
# పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు


## కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న
# ఎమ్మెల్యే ముత్తుముల



4



## నియోజకవర్గ అభివృద్ధికై అధికారులు
# అందరూ దృష్టి సారించాలి

**– విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**


**పెన్ పవర్ అద్దంకి జులై 6**

ప్రతి అధికారి కూడా నియోజకవర్గ అభివృద్ధి కొరకై దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం అద్దంకి నగర పంచాయతీ కార్యాలయం నందు మున్సిపల్ మరియు పలు శాఖల అధికారులతో మంత్రి రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా స్వాతంత్ర సమరయోధుడు దళిత నేత సంఘసంస్కర్త మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ. పట్టణంలో మంచినీటి సౌకర్యం కొరకు అంతర్గత సిమెంట్ రోడ్లు ఎడాపెడా పగలగొట్టి పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలివేయడం బాధ్యత రాహిత్యమని వెంటనే పనులు పూర్తి చేయాలన్నారు, అంతేకాక పలుచోట్ల రోడ్లు, డ్రైనేజీ కాలువల మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉన్నాయని వాటిని తొలగించాలని మంత్రి ఆదేశించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో సింగరకొండ వద్ద నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలు త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే టిడ్కో గృహాలకు విద్యుత్,తాగు నీరు అందేలా వెంటనే ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. నామ్ హైవే రోడ్డు పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని డ్రైనేజీ కాలువలు సక్రమంగా నిర్మించాలని,గోపాలపురం,ఏల్చూరు గ్రామాల పరిధిలో రోడ్డు విస్తరణ లేకపోవడంతో ఎదురు ఎదురుగా వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని, రైతులకు నష్టపరిహారం చెల్లించి యుద్ధ ప్రాతిపదికన నామ్ హైవే పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే పట్టణంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాహనాలు రాకపోకలకు వీలుగా పోలీసు అధికారులు సమన్వయం చేసుకొని సిగ్నల్ లైట్ లను ఏర్పాటు చేయాలని నామ్ హైవే అధికారిని ఆదేశించారు. అగ్నిమాపక కేంద్రానికి స్థలాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా పట్టణంలో కలుషితం లేని మంచినీటిని సరఫరా చేసేలా పైప్ లైన్లను సరి చూసుకోవాలని, మరుగు కాల్వలలో ఎప్పటికప్పుడు పూడిక తీత

4

## టెట్.., డౌట్స్ చెప్పే
## కాల్ సెంటర్
# నెంబర్స్ కట్..?!?!

**పనిచేయని ఇచ్చిన నాలుగు కాల్ సెంటర్ నెంబర్లు**
**ఇన్కమింగ్ సేవలు లేవని రెండు, అవుట్ ఆఫ్ నెట్వర్క్ ఏరియా అని రెండు**
**ఆందోళనలో టెట్ కు అప్లై చేసుకుంటున్న అభ్యర్థులు**







**చీరాల, జూలై 06,పెన్ పవర్**

ఉపాధ్యాయ ఉద్యోగాలకు అర్హత సాధించేందుకు, రాయవలసిన టెట్ పరీక్షకు, ఈనెల 3వ తేదీ నుండి పేమెంట్ స్వీకరించటం, ఈనెల 4వ తేదీ నుండి దరఖాస్తులను స్వీకరించటం, ప్రభుత్వం ప్రారంభించింది. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకునేందుకు, పలు సందేహాలు వెల్లువెత్తడంతో, సందేహాల నివృత్తి కోసం, ఆన్లైన్ వెబ్సైట్లో ఇచ్చిన కాల్ సెంటర్ నెంబర్లకు, ఫోన్ చేస్తే,నిర్వేర పోక తప్పదు. ఎందుకంటే ఆన్లైన్ వెబ్సైట్లో ఇచ్చిన 4 కాల్ సెంటర్ నంబర్లు, పనిచేయడం లేదని అభ్యర్థులు వాపోతున్నారు. మొదటి రెండు నెంబర్లు అయితే ఇన్కమింగ్ సేవలు లేవని, మరో రెండు నెంబర్లు అయితే అవుట్ ఆఫ్ కవరేజ్ ఏరియా అని వస్తుందని, ప్రభుత్వ వెబ్సైట్లో ఇచ్చిన కాల్ సెంటర్ నంబర్లు పనిచేయకపోవటం ఏంటో ఈ మెసేజ్లు ఏంటో అంటూ తలలు పట్టుకుంటున్నారు.ఈనెల మూడవ తేదీ అప్లికేషన్ పేమెంట్ కట్టిన తర్వాత, నేటి వరకు కొందరు అప్లికేషన్ పూర్తి చేయ లేకపోయారు. పదవ తరగతి హాల్ టికెట్ నెంబర్ తప్పనిసరి గా పూర్తి చేయాల్సిందే నని, లేకపోతే అప్లికేషన్ సబ్మిట్ కావడం లేదని, ఓపెన్ యూని వర్సిటీలో నేరుగా డిగ్రీ చేసి, బీఈడీ చేసిన ఉద్యోగార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం ఏమిటో కనుక్కుందా మని, కాల్ సెంటర్ నెంబర్లకు ఫోన్ చేస్తే, ఫోన్లు పని చేయడం లేదని, ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో వారు కొట్టుమిట్టాడుతున్నారు. ఏ విద్యార్హత లేకపోయినా నేరుగా డిగ్రీ చేసి, బీఈడీ చేసిన వారు, అటు టెట్ రాసేందుకు, ఆ తర్వాత డిఎస్సీ కి అరులేనని, గతంలో కూడా రాసి అవకాశం పొందలేకపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు కనీసం అప్లై చేసుకోవడానికే, ఎందుకు ఈ

తరువాయి 4లో..

# త్వరలోనే క్రీడా స్టేడియం నిర్మిస్తాము

**అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేస్తాము.**
**క్రీడా మరియు రవాణా శాఖా మంత్రి రాంప్రసాద్ రెడ్డి.**
**క్రీడా యువతి, యువకులకు మంచి రోజులు- ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి.**

**కావలి పెన్ పవర్ జులై 6**

కావలి పట్టణంలో శనివారం క్రీడా మరియు ప్రమాణ శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి విజయవాడ నుండి రాయచోటికి వెళ్లే మార్గం మధ్యలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పిలుపుమేరకు ముసునూరులో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మంత్రి విచ్చేశారు. ఆయనకు ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి, బొకే అందజేశారు. విచ్చేసిన పార్టీ నాయకులను మంత్రి కి పరిచయం చేశారు. అనంతరం కావలి నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అభివృద్ధికి తప్పక సహకరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం దశాబ్దాల కాలంగా క్రీడాకారులకు నిరూపయోగంగా మారిన క్రీడా మైదానాన్ని ఎమ్మెల్యే తో కలిసి మంత్రి పరిశీలించారు. క్రీడా శాఖ మంత్రి ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో ప్రతిరోజు సంక్రాంతి పండుగలా ఉంటుందని తెలిపారు. కావలి లో మంచి స్టేడియం నిర్మాణానికి సహకారం అందిస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దటం జరుగుతుందని తెలిపారు. డిపిఆర్ ప్రిపేర్ చేయిస్తే స్టేడియం నిర్మాణం చేపడతామన్నారు. గత ప్రభుత్వంలో లాగా ఆడంబరాలకు పోయి వారం రోజుల్లో వందల కోట్ల రూపాయలు వృధాగా ఖర్చు పెట్టడం కాకుండా, ప్రతి పైసాను

తరువాయి 4లో..





## కొమరోలులో పడకేసిన
# పారిశుద్ధ్యం

**కొమరోలు పెన్ పవర్ జూలై 6**

కొమరోలు పట్టణంలో గత ఆరు రోజులుగా పారిశుద్ధ్యం పడకేసింది. దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఆందోళనకు గురవుతున్నారు. కొమరోలు గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు 9 మంది , టెండర్లపై విధులు నిర్వహిస్తున్న ఏడు మంది పారిశుధ్య కార్మికులు తమకు అందవలసిన వేతన బకాయిలు అందించాలని కోరుతూ ఈనెల రెండవ తేదీ నుంచి విధులను బహిష్కరించి గ్రామ సచివాలయాల ప్రాంగణ ప్రధాన గేటు వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. దీనితో పట్టణంలో పారిశుధ్యం లోపించింది. వీధులు చెత్తాచెదారంతో నిండిపోయాయి. ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు ను గత ఆరు రోజులుగా శుభ్రం చేయకపోవడంతో రోడ్డు పై చెత్తాచెదారం నిండి పాదచారులకు అసహ్యాన్ని కల్పిస్తూ కల్పిస్తున్న ది. కొమరోలు లోని ఆంజనేయస్వామి ఆలయ కూడలి వద్ద గల ఖాళీ స్థలంలో పరిసర వీధులకు చెందిన చెందిన వ్యాపారస్తులు, ప్రజలు చెత్తాచెదారాన్ని వేయటంతో ప్రధాన రోడ్డు పక్కన పెద్ద దిబ్బగా మారింది. దీనితో ఆ రోడ్డుపై రాకపోకలు సాగించే ప్రజలు అసహ్యానికి గురవుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .ఇక వీధులలో పారిశుధ్య కార్మికులు గత ఆరు రోజులుగా పర్యటించి చెత్తను సేకరించకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలకు పంపిణీ చేసిన డస్ట్ బిన్ లు నిండిపోవడంతో ప్రజలు చెత్తను వీధి రోడ్లపై వేస్తున్నారు. స్వచ్ఛ భారత్ కార్మికులకు గత 20

4

**గత ఆరు రోజులుగా సమ్మెలో కొనసాగుతున్న పారిశుద్ధ కార్మికులు.**
**చెత్తాచెదారంతో నిండి దుర్గంధంగా మారిన వీధులు.**
**వీధుల కూడళ్లలో ఏర్పడిన చెత్త దిబ్బలు.**
**పారిశుద్ధ్య లోపంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు.**
**అంటు వ్యాధులను తలుచుకుంటూ ప్రజల ఆందోళన**
**స్వచ్ఛభారత్ కార్మికులకు 10 నెలల జీతాలు మంజూరు.**
**టెండర్ వర్కర్ల కు కూడా జీతాలు ఇస్తేనే విధుల్లో చేరుతామని స్వచ్ఛభారత్ కార్మికుల ప్రకటన.**
**పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లుగా మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి ప్రకటన.**

మూడవ పేజీ తరువాయి

## కొమరోలులో పడకేసిన

# పారిశుధ్యం





నెలలుగా ,టెండర్లపై పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత పది నెలలుగా జీతాలు అందవలసి ఉన్నది. అయితే నిధుల కొరత కారణంగా పారిశుధ్య కార్మికులకు వేతన బకాయిలు చెల్లించడంలో జాప్యం జరుగుతున్నదని పంచాయతీ అధికారులు గ్రామ సర్పంచ్ చెబుతున్నారు .అయితే తమకు అందవలసిన వేతన బకాయిలు పూర్తిస్థాయిలో మంజూరు చేస్తేనే తాము విధులలో చేరగలమని పారిశుధ్య కార్మికులు తెగేసి చెబుతున్నారు. వేతన బకాయిలు మంజూరు చేయనందుకు నిరసనగా శుక్రవారం ప్రధాని ఆర్ అండ్ బి రోడ్డుపై కూర్చొని రాస్తారోకో కూడ చేశారు. అయితే అధికారులు సర్ది చెప్పడంతో రాస్తారోకోను విరమించి శిబిరంలోనే నిరసన దీక్షలు కొనసాగిస్తున్నారు . కాగా స్వచ్ఛభారత్ కార్మికులుగా పనిచేస్తున్న తొమ్మిది మందికి 15 ఆర్థిక సంఘం నిధుల ద్వారా 10 నెలల పాటు జీతాలు మంజూరు చేసి వారి బ్యాంకు అకౌంట్లో శనివారం జమ చేశామని పంచాయతీ కార్యదర్శి కావడి సురేష్ తెలిపారు. అయితే టెండర్లపై పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సాధారణ నిధుల నుంచి వేతనాలు మంజూరు చేయవలసి ఉన్నదని, అయితే గ్రామపంచాయతీలో సాధారణ నిధుల కొరత ఉన్నందువల్ల వారికి వేతనాలు చెల్లించడంలో జాప్యం జరుగుతున్నదని ,అయినప్పటికీ సర్పంచ్ సహకారంతో ఉన్నతాధికారుల అనుమతి తీసుకొని వారికి కూడా త్వరలో 15 ఆర్థిక సంఘం నుంచి బకాయిలు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. అయితే స్వచ్ఛభారత్ కార్మికులు టెండర్లపై పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు ఐక్యంగా వేతనబకాయల కోసం పోరాటాలు చేస్తున్నామని, ఇలాంటి పరిస్థితులలో స్వచ్ఛభారత్ కార్మికులుగా పనిచేస్తున్న తమకు వేతనాలు మంజూరు చేసినంత మాత్రాన తాము విధులలో చేరబోమని తమతో పాటుగా పారిశుద్ధ పనులు నిర్వహిస్తున్న టెండర్ల పై పని చేస్తున్న నలుగురు స్వీపర్లకు ,ఇద్దరు కాక్ టర్నర్లకు, మరో ఎలక్ట్రిషన్కు వేతన బకాయిలు చెల్లిస్తేనే తాము కూడా విధులలో చేరగలమని స్వచ్ఛభారత్ కార్మికులు చెబుతున్నారు .స్వచ్ఛభారత్ కార్మికులు ,టెండర్లపై పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నందువల్ల ప్రజలు ఇబ్బందుల గురవుతూ ,పారిశుధ్య లోపం వలన వ్యాపించే అంటు వ్యాధులను తలుచుకుంటూ ఆందోళన చెందుతున్నారు. సమ్మె విరమించి విధులలో చేరి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఎంపీడీవో, ఈవోఆర్డి పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ పారిశుద్ధ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

మరి పారిశుధ్య కార్మికులు తాము చేస్తున్న నిరసన కార్యక్రమాలను విరమించి విధులలో చేరుతారో లేదా సమ్మెను కొనసాగిస్తారో వేచి చూడవలసి ఉన్నది. ఇది ఇలా ఉండగా ఈనెల 8వ తేదీ సోమవారం కొమరోలు లో జరిగే మండల సర్వసభ్య సమావేశానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హాజరు కానున్నారని, ఆ సందర్భంగా ఆయనను కలసి తమ సమస్యలను మొరపెట్టుకుంటామని పారిశుధ్య కార్మికులు చెబుతున్నారు .అదే జరిగితే పారిశుద్ధ కార్మికుల సమస్యల పరిష్కారానికి శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# త్వరలోనే క్రీడా స్టేడియం నిర్మిస్తాము





అభివృద్ధి, సంక్షేమంకు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం జులై ఒకటో తేదీన 4000 కోట్ల రూపాయలతో 28 రకాల పెన్షన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని తెలిపారు. అసెంబ్లీలో కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేని వ్యక్తి తెలుగుదేశం ప్రభుత్వంపై ఆవాకులు చవాకులు పేలుస్తున్నారని మండిపడ్డారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎవరికీ దక్కని గౌరవం ఆంధ్రప్రదేశ్ లో కూటమికి దక్కిందని తెలిపారు. తన కేసుల మాఫీ కోసం, లాభాల కోసం జగన్ ఢిల్లీకి వెళ్లేవాడిని, చంద్రబాబు మాత్రం కేంద్రంతో పోట్లాడి నిధులు తీసుకువస్తున్నారని అన్నారు. ఈ ఐదేళ్లపాటు కూటమి ప్రభుత్వం నిధులు సాధిస్తూనే ఉంటుందని తెలిపారు. కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ, కావలికి త్వరలోనే మంచి రోజులు రానున్నాయని తెలిపారు. యువతీ యువకులకు ఈరోజు పండుగ రోజు అని తెలిపారు. క్రీడా మరియు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి కావలికి విచ్చేయటం స్టేడియం సందర్శించడం శుభపరిణామం అని తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో అన్ని శుభశకునాలే అని అన్నారు. మంత్రి డిపిఆర్ తయారు చేయమనడం హర్షణీయమని, క్రీడాకారులతో మాట్లాడి ఏఏ ట్రాక్ లు అవసరమో తెలుసుకొని డిపిఆర్ ప్రిపేర్ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెట్.., డౌట్స్ చెప్పే కాల్ సెంటర్

# నెంబర్స్ కట్..?!?!

ఇబ్బందో అర్థం కావడం లేదని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో విజనరీ, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ము ఖ్యమంత్రి చంద్ర బాబు, మంత్రి నారా లోకేష్ ల హయాంలో, ఈ సాంకేతిక సమస్య ఏమిట ని, ప్రభుత్వం ఇచ్చిన కాల్ సెంటర్ నంబర్లే పనిచేయకపోవ టమేమిటని, ఉద్యోగార్థులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లు తక్షణం స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ఓపెన్ యూనివర్సిటీ ద్వారా నేరుగా డిగ్రీ చేసి, బీఈడీ చేసిన వారికి, పదో తరగతి హాల్ టికెట్ నెంబ ర్ మాండెటరీ కాకుండా చూడా లని, కాల్ సెంటర్ నంబర్లు పని చేసేలా తగిన చర్యలు తీసుకో వాలని, ఆందోళనలో ఉన్న ఉ ద్యోగార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికై అధికారులు

# అందరూ దృష్టి సారించాలి







పనులు పారిశుధ్య పనులు శరవేగంగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించే దిశగా స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కమీషనర్ కు మంత్రి రవికుమార్ సూచించారు. గత ప్రభుత్వంలో ఏర్పడిన కాలనీలలో ఎన్ని గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటికి కావలసిన మౌలిక వసతుల పనులను త్వరగా పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ డి.ఈ కి ఆదేశాలు జారీ చేశారు.విద్యుత్ సమస్య ఉన్న సంబంధిత ప్రాంతాలలో అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు,తీగలు మరియు ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేయాలని కోరారు. గుండ్లకమ్మ నది తీర ప్రాంతంలో అధికారులు గుర్తించిన చోటే ఇసుక తవ్వకాలు జరపాలని, ఇష్టారీతిన తవ్వకాలు చేపడుతుండడంతో వంతెన దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే మే , జూన్,జులై నెలలకు సంభంధించి 3వేలు, పెంచిన పింఛన్ 4000 రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయలు ఇంటింటికి వెళ్లి మొదటి రోజు దాదాపుగా 90% లబ్ధిదారునికి అందించిన ప్రతి అధికారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఆయా పథకాలను అందజేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు అభిమతమని ఆయన కొనియాడారు. పేదలు,కార్మికులు,కర్షకుల కడుపు నింపే అన్న క్యాంటీన్ లను రాష్ట్రవ్యాప్తంగా అతి త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు,రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ రాబోతుందని స్పష్టం చేశారు. నగర పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వంలో చేస్తూ మధ్యలో మరియు ఆగి ఉన్న నిర్మాణాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బొమ్మనంపాడు లేఅవుట్ కు విద్యుత్, తాగునీటి సరఫరా అందించాలని, అంతేకాక లబ్ధిదారులను ప్రోత్సహించి ఇళ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని,అద్దంకి పురపాలక సంఘం అభివృద్ధి పథంలో నడిపేలా సంపూర్ణ సహకారం ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ అధికారులు,కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న

# ఎమ్మెల్యే ముత్తుముల

**ఎక్స్ అఫీషియో మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేసిన అశోక్ రెడ్డి**

**ఎన్నికల వరకే అభ్యర్థులం' ప్రత్యర్థులం 'అనంతరం ప్రజలందరికీ బాధ్యులం**

**కలసి మెలసి నగరపంచాయతీని సుందరీకరించుకుందాం**

**ప్రధానంగా తాగునీటి సమస్య పై దృష్టి సరిదాం**


**రామన్న కత్తువ నీటిని గిద్దలూరు కు తరలించి గిద్దలూరు దాహార్తి తీరుదాం**

**నగర పంచాయతీ అభివృద్ధి కి అంచనాలను రూపొందించండి**

**సగిలేరు వాగును అభివృద్ధి కి కృషి**

**మునకకు గురయ్యే వాగు పరివాహక ప్రాంత ప్రజలను కాపాడుకుందాం**

**నగరపంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి కి ఘనస్వాగతం**








**గిద్దలూరు పెన్ పవర్ జులై 6**

గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శనివారంనాడు పాల్గోన్నారు. శాసనసభ్యులుగా ఎన్నికైన అనంతరం మొదటి సారిగా హాజరైన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కౌన్సిల్ ఎక్స్ అఫీషియో మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు శాసనసభ్యులు నగర పంచాయతీ కార్యాలయానికి వచ్చేముందు సాయిబాబా మందిరంలో సాయిబాబాకు ప్రత్యేక పూజాలను నిర్వహించారు మందిర అధ్యక్షులు డాక్టర్ జె వి నారాయణ అశోకరెడ్డి కి స్వామివారి శేషవస్త్రాని సమర్పించి తీర్థప్రసాదాల నొసంగారు వేదపండితులు వేదాశీ స్సులు అందజేశారు ఈసందర్భంగా కౌన్సిల్ సభ్యులు అధికారులు ఆశోక్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు కౌన్సిల్ సమావేశం హాలులోకి చేరుకున్న ఆశోక్ రెడ్డి తో కమీషనర్ శ్రీనివాసరావు ఎక్స్ అఫీషియో మెంబర్ గా ప్రమాణం చేయించారు కౌన్సిల్ తీర్మానంలోని అంశాలను పరిశీలించి వాటికీ ఆమోదం తెలియచేశారు. ఈ సందర్భంగా అశోకరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పై ప్రతీ ఒక్కరూ స్పందించి, వెంటనే పరిష్కారం చేయాలని పదవులు అలంకరణ కు కాదని, ప్రజలు మనకు ఇచ్చిన బాధ్యత అని, ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినపుడే ప్రజల మన్ననలు పొందగలమన్నారు ఎన్నికల సమయం వరకే ప్రత్యర్థులమని ఎన్నక అయిన తరువాత. మనమందరం పజలకు భాద్యులమని ప్రజలు మనకు అప్పగించిన బాధ్యత ను కలిసి మెలసి పని చేసి ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయక నగరపంచాయతీ అభివృద్ధి కి కృషిచేద్దా మన్నారు ప్రధానంగా తాగునీటి సమస్యను అధిగమించేందుకు యుద్ధప్రాతిపదికన పనిచేయాల్సిఉందన్నారు తాగునీటి నీటి సమస్య పరిష్కారానికి ఎంత ఖర్చు అయినా చేసి ప్రజా దాహార్తిని తీరుద్దామన్నారు గతం లో రామన్న కత్తువ నుంచి నీటిని తరలింపు కు నిధులు సేకరించామని కానీ గత ప్రభుత్వం దాన్ని రద్దుచేసిందని తెలిపారు ఆపనిని త్వరితగతిన చేద్దామని తెలిపారు నగరపంచాయతీ అభివృద్ధి కి ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత మంత్రి ' ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధుల సేకరణ చేసుకుందాం అన్నారు ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేసుకుందామన్నారు వెనుకబడినప్రాంతాల అభివృద్ధి కి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుముఖంగా ఉన్నారన్నారు సగిలేరు వాగు అభివృద్ధి కి గతంలోనే 15 కోట్ల రూపాయల మంజూరు చేయించామని కానీ గత ప్రభుత్వం లోఆపనులు జరగలేదని తెలిపారు కానీ సగిలేరు పరివాహక ప్రాంత ప్రజలు వాగు ప్రవాహానికి ముంపుకు గురికాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సమస్య ను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిస్కారానికి కృషి చేస్తానని ఆశోక్ రెడ్డి హామీ ఇచ్చారు అట్లే వాగులో చెక్ డ్యాంల నిర్మాణంపై చేయాయాల్సి ఉందని తద్వారా భూగర్భజలాలు పెంపొందించవచ్చున్నారు ప్రాధాన్యత క్రమంలో గిద్దలూరు ను అభివృద్ధి చేద్దామన్నారు అట్లే పార్కుల ఏర్పాటు అవసరమేనని పేర్కొన్నారు గిద్దలూరు లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని దీన్ని పరిస్కారానికి కృషి చేయాలన్నారు ఒకరికొకరం కలిసి పనిచేసి ప్రజల మన్ననలను పొందు దామని అశోకరెడ్డి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## జగనన్న కాలనీల పేరిట రాష్ట్రంలో భారీ కుంభకోణం : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జులై 06**

తాము ఎంతోకాలంగా చెబుతున్నట్లు రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం హయాంలో జగనన్న కాలనీల పేరిట భారీ కుంభకోణం జరిగిందని మరోసారి స్పష్టం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు. మొన్న తన సొంత నియోజకవర్గం చిలకలూరిపేట, నిన్న మాజీ ముఖ్యమంత్రి సొంత జిల్లా, సొంత నియోజకవర్గం పులివెందులలో వెలుగుచూసిన అక్రమాలు అవినీతికొండలో చిన్నభాగం మాత్రమేనని నిప్పులు చెరిగారు. పేదలకు, పెత్తందార్లకు మధ్యపోరాటం అంటూ పేదల ఇళ్ల పేరిటనే వేల కోట్లు మేసేసిన ఘరానాదొంగ జగన్ అని ధ్వజమెత్తా రు ఆయన. వారి అయిదేళ్ల హయాంలో పేదలకు ఇళ్ళస్థలాలు పేరు చెప్పి జగన్ 11వేల కోట్లుకు పైగా ఖర్చు చేశారని, అందులో సింహభాగం వైకానేతల చేబుల్లోకే వెళ్లాయన్నారు ప్రత్తిపాటి. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో వెలుగుచూస్తోన్న అక్రమాలపై శనివారం ఒక పత్రికా ప్రకటన విడుద ల చేశారాయన. తమ నియోజకవర్గంలోని పసుమర్రు అనే చిన్న గ్రామంలోనే జగనన్న కాలనీల పేరిట సేకరించిన భూముల్లో కొట్టేసిన కమీషన్ రూ. 1.16కోట్లను రైతుల ఫిర్యాదుతో అవినీతిమంత్రి తిరిగి చెల్లించారని, గుదేవారిపాలెంలో అలానే కోటికి పైగా వసూలు చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఊరిలో వైకాపా నేతలు, అప్పటి ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ పెద్దలు పెద్దఎత్తున డబ్బు లు దండుకున్నారన్నారు ప్రత్తిపాటి. అవన్నీ తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లోనే జరిగాయని కింది నుంచి పై వరకు తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు పంచుకుని పేదల ఉసురుపోసుకున్నారని మండిపడ్డారాయన. ఏ ఊరిలో ఎక్కడ జగనన్న కాలనీలు ఇవ్వాలో ముందు నిర్ణయించుకుని, ఆ విషయం స్థానిక రైతులకు చెప్పకుండా కారుచౌకగా బినామీల పేరిట భూములు కొనేసి, తిరిగి అవే భూములు ప్రభుత్వానికి మార్కెట్ రేట్లకు అమ్మి సొమ్ము చేసుకున్న ప్రబుద్ధులు వైకాపా దొంగలని తలంటారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదో ఇన్‌సైడర్ ట్రేడింగ్ స్థాయిలో చేశారని, వాటన్నింటిపైనా సమగ్ర దర్యాప్తు చేయించాలని కూడా ముఖ్యమంత్రిని కోరతామన్నారు. ప్రస్తుతం తమ ఎమ్మెల్సీ ఫిర్యాదు తో ముఖ్యమంత్రి చంద్రబాబు పులివెందులలో విచారణకు ఆదేశించారని, అదే రీతిలో రాష్ట్రం మొత్తం జగనన్న కాలనీల పేరిట దోచుకున్న వారి లెక్కలు తేల్చాలన్నారు. జగన్ ప్రభు త్వం జగనన్న లే అవుట్‌ల కోసం కొనుగోలు చేసిన భూముల్లో ప్రతి ఎకరానికి 30 నుంచి 60లక్షల వరకు వాళ్లు జేబుల్లో వేసుకున్నట్లు అనుమానాలన్నాయి, అవేగాక కాలనీల పేరు చెప్పి తమ సొంత స్థలాలు, పొలాలు పక్కన నుంచి రోడ్లు వేయించుకుని మరోరూపంలోనూ లబ్ధిపొందారని, ఆ పాపాలన్నీ కడిగేయాల్సిన సమయం అసన్నమైందని స్పష్టం చేశారు ప్రత్తిపాటి పుల్లారావు.

# నిస్వార్థ ప్రజా సేవకుడు బాబు జగ్జీవన్ రామ్

### రాజకీయ పదవులకు వన్నెతెచ్చిన గొప్ప మేధావి -దళితుల ముద్దుబిడ్డ బాబు జగ్జీవన్ రామ్

### ఉద్యమాలలో అలుపెరుగని పోరాటం సాగించిన గొప్ప దేశభక్తులు

### అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

### జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడిన హెడ్మాస్టర్ గురుస్వామి

**కొమరోలు పెన్ పవర్ జూలై 6**

గొప్ప రాజకీయవేత్తగా భారతదేశానికి ఉప ప్రధానిగా అనేక పదవులు అలంకరించి దేశానికి నిస్వార్థంగా సేవలు అందించిన గొప్ప మేధావి బాబు జగ్జీవన్ రామ్ అని అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి పేర్కొన్నారు. మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆ పాఠశాలలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు .ఆ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ భారతదేశానికి చేసిన సేవలు మరువ లేనివని అన్నారు .భారత స్వాతంత్ర సమరంలో పాల్గొని, స్వాతంత్రం అనంతరం 50 సంవత్సరాల పాటు పార్లమెంటు సభ్యులుగా, 30 సంవత్సరాల పాటు కేంద్ర మంత్రిగా సేవలు అందించడమే కాకుండా భారతదేశానికి ఉప ప్రధానిగా పనిచేసి ఆ పదవికి వన్నెతెచ్చిన గొప్ప రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన వివరించారు. స్వాతంత్ర





సమరంలో అలుపెరుగని పోరాటం సాగించి, జాతి పిత మహాత్మా గాంధీ నాయకత్వంలో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని ఉద్యమ స్ఫూర్తి చాటిన జగ్జీవన్ రామ్ ను దేశ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని అన్నారు. దళితుల ఉద్ధరణకు పాటుపడి దళితుల ఆరాధ్య దైవంగా, నిష్కలంక హృదయంతో, నిస్వార్థంగా దేశానికి సేవలు అందించి భరతమాత ముద్దుబిడ్డగా పేరు ప్రఖ్యాతులు గడించిన జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శప్రాయం కావాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్మీలో నాయబ్ సుబేదార్ షేక్ రజ్జు భాషాకు ఘన నివాళులర్పించిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 6**

బాపట్ల పట్టణం భావ పూరి కాలనీకి చెందిన భారత ఆర్మీలో నాయబ్ సుబేదార్ గా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన షేక్ రాజ్జు భాషా పార్థివ దేహానికి బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ఘన నివాళు లర్పించారు. భారతదేశ రక్షణ కోసం పనిచేస్తూ అనారోగ్యంతో విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన రాజు భాషా కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. భారత ఆర్మీలో పనిచేస్తూ కుటుంబాలకు దూరంగా ఉంటూ భారతదేశ ప్రజలకు ప్రతిక్షణం రక్షణ కల్పిస్తూ ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతూ దేశంలో ఉన్న ప్రజలను ప్రశాంతత అందించే విధంగా ప్రశాంతంగా నిద్రపోయే విధంగా కృషి చేస్తున్న భారత జవానులందరికీ శిరసు వంచి వందనం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా జగజీవన్ రామ్ వర్ధంతి వేడుక లు



**పొదిలి, పెన్ పవర్ జులై 6**

పేద బలహీన బడుగు వర్గాల ఆశాజ్యోతి, మాజీ దేశ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ వర్ధంతి వేడుకలు పొదిలిలో శనివారం నాడు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పట్టణంలోని ఏబీఎన్ పాఠశాల, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గల జగజీవన్ రామ్ విగ్రహాలకు దళిత సంఘాల నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ జగజీవన్ రామ్ భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కరాటం అశోక్, ఎం కిరణ్, పి రవి ఆదిమూలపు రవి, బూదాల కమలాకర్, నెహెమీయా, ఠాగూర్ నాగేశ్వరరావు, ఏ రవి నాగులు, సామేలు, బెంజిమెన్, ఎలీషా, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కాటూరి వారి పాలెం లో వైభవంగా బొడ్డు రాయి ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ జూలై 6**

పొదిలి పట్టణ శివారులోని కాటూరి వారి పాలెం గ్రామంలో శనివారం నాడు సీతాలమ్మ తల్లి బొ బొడ్డు రాయి ప్రతిష్ట ఆరవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు కాటూరి వారి పాలెం గ్రామానికి చెందిన జిల్లా బిజెపి నాయకులు మాకినేని అమర సింహం ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఎంతో అట్టహాసంగా జరిపారు ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య మాకినేని అమర సింహం పూజా కార్యక్రమాలను నిర్వర్తించారు గ్రామంలోని బొడ్డు రాయి ప్రతిష్ట కార్యక్రమానికి ధర్మకర్తగా వ్యవహరిస్తున్న మాకినేని అమరశింహం ప్రతిఏటా కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు అందులో భాగంగా శనివారం నాడు కూడా సీతాలమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని గ్రామస్తులను ఆనందింపజేశారు అనంతరం పులిహోర ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాకినేని అమరశిహంతో పాటు పో పోరి నరేష్ బాబు, కాటూరి నారాయణ ప్రతాప్, కాటూరి సుభాషిని, రాయపాటి అశోక్, రాయపాటి ఆంజనేయులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదానం

**కావలి పెన్ పవర్ జులై 6**

కావలి పట్టణంలో రూరల్ హెడ్ కానిస్టేబుల్ చలంచర్ల సుధాకర్ వారి కుమారుడు చలంచర్ల వెంకట శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా హ్యాపీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణ శివాలయం వద్ద లక్ష పూల మార్చనలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం నిరుపేదలైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు గని బాషా సభ్యులు మాలకొండ రెడ్డి కావలి రూరల్ హెడ్ కానిస్టేబుల్ చలంచర్ల సుధాకర్ దంపతులు పాల్గొని సేవలందించారు.



## బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి వేడుక



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 6**

హరిత విప్లవంలో వ్యవసాయాన్ని ఆధునికరించటంలో జగ్జీవన్ రామ్ అందించిన సహకారం ఎనలేనిదని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతిని శనివారం ఎమ్మెల్యే ఆనందబాబు క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు,జిల్లా పరిషత్ చైర్మన్ క్రిస్టినా, కే ఎస్ కే కళాశాల ల అధినేత కే సురేష్ కుమార్ లు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ దళితుల ఆరాధ్య దైవమైన బాబు జగ్జీవన్ రామ్ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పనిచేశారన్నారు. ఆయన సేవలను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సామాజిక సమానత్వం పై అందరినీ చైతన్య పరిచేందుకు మహాసభలకు పునాదివేసి ఎన్నో ఉద్యమాలు నడిపారన్నారు. మచ్చలేని నిస్వార్థ నాయకునిగా నిలిచిపోయిన జగజ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు. ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు బాబు జగజీవన్ రామ్ అన్నారు. వెనుకబడిన అణగారిన వర్గాల వారి అభ్యున్నతికై నిరంతరం కృషి చేసిన అవిశ్రాంత శ్రామికుడిగా జగజ్జీవన్ రామ్ చరిత్రలో నిలిచిపోయారని ఆనంద్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కత్తెర సురేష్ కుమార్,గోళ్ళ అరుణ్,దళిత సంఘాల నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులున్నారు.

## 38వ వర్ధంతి బాబూ జగ్జీవన్ రామ్ నివాళులు అర్పించారు

### తెలుగుదేశం పార్టీ నాయకులు

**పెన్ పవర్ పామూరు జూలై 6**

దళిత జాతి ముద్దుబిడ్డ భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక శనివారం ఆర్టీసీ బస్టాండ్ వద్దగల విగ్రహాలకు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు డోలా శేషు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పువ్వాడి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పూజా తప్పకుండా అమలు చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ముప్పైమూడేళ్ళకు పైగా కేంద్ర కేబినెట్ మంత్రిగా, దేశ ఉప ప్రధానమంత్రిగా జగ్జీవన్ రామ్ తీసుకున్న అసంఖ్యాక నిర్ణయాలు దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డాయి అన్నారు. బ్రిటిష్ వలసవాద సంకెళ్ళు తెంపి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని, సామాజిక సమానత్వం నిర్మించాలని జగ్జీవన్ రామ్ విద్యార్థి దశలోనే సంకల్పించుకున్నారు అని తెలిపారు. మూఢనమ్మకాలు, సామాజిక వివక్ష, అసమానతలు లేని స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ నిర్మాణం జగ్జీవన్ రామ్ దార్శనికతలో రూపుదిద్దుకుందని, స్ఫూర్తిదాత, ఆదర్శనీయుడు, అణగారిన వర్గాల హక్కుల మహానాయకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ గారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా



ఉండాలని పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపు మాలాద్రి, బిజెపి రమణయ్య, మోరబోయిన హుస్సేన్ రావు, పట్టణ అధ్యక్షుడు ఎస్.కె ఖజా రహమతుల్లా, ఉప్పలపాటి హరి బాబు, అడుసుమల్లి ప్రభాకర్, గుంటుపల్లి శీను, జిల్లా మైనార్టీ నాయకులు మాచర్ల రహిమాన్, పోక వినోద్, మండల రమణయ్య, గుత్తి మహేష్, ఐ టి డి పి రామకృష్ణ, తిరుపతయ్య, ఎమ్మార్పీఎస్ మోసే శంకర్, అజయ్, తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు , మహిళా నాయకులు పాల్గొన్నారు.

## మండల సమైక్య కార్యనిర్వాహక సమావేశం



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 6:**

భట్టిప్రోలు మండల సమైక్య కార్యనిర్వాహక సమావేశం జాలాది ధనలక్ష్మి మండల సమైక్య అధ్యక్షురాలు అధ్యక్షతనశనివారం మండల పరిషత్ సమావేశ హాలులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న సంఘాలు నిర్వహించుకునే ఆర్థిక లావాదేవీలు,యా నిమేటర్ల మొబైల్ బుకింగ్ కీపింగును సేవింగ్ వచ్చు విధంగా చేయాలన్నారు. ఏపీఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మండలం పరిధిలో ఉన్న ప్రతి యానిమేటరు క్రమం తప్పకుండా చిన్న సంఘాలు మరియు గ్రామ సంఘాల సమావేశాలు నిర్వహించి సమావేశంలోనే పుస్తక నిర్వహణ కూడా చేసి ప్రభుత్వ పథకాలు అన్నీ కూడా అర్హులైన పేద మహిళలకు అందేలా చూడాలన్నారు. శ్రీనిధి మేనేజర్ పిల్లి అశోక్ మాట్లాడుతూ భట్టిప్రోలు మండలానికి ఆర్థిక సంవత్సరానికి రూ 6 కోట్లు స్త్రీ నిధి జీవనో పాదులు రుణాలు నిమిత్తం లక్ష్యాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. కాబట్టి జీవనోపాదులు కొరకు అర్హులైన మహిళలకు శ్రీనిధి రుణాలు ఇప్పించాలని తెలియజేశారు. ఎన్ ఆర్ జి ఎస్ టి ఏ సుధీర్ మాట్లాడుతూ 25 సెంట్లు నుండి ఒక ఎకరం లోపు ఉన్న సొంత భూమి కలిగిన రైతులు పండ్లు మరియు పూల తోటల పెంపకానికి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఏపీ సీఎం అఫ్ ఎన్ ఎఫ్ ఏ శ్రీవల్లి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా వ్యవసాయం సాగు చేసీ%దీ%ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. సిఏ పాండురంగారావు సమావేశంలో పాల్గొన్న సిబ్బంది మరియు మహిళలందరికీ డెమో పద్ధతిలో విత్తన శుద్ధి మరియు బీజామృతం గురించి తెలిపారు. బ్యాంకుల సమన్వయకర్త సౌజన్య మహిళలందరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల సమైక్య పదాధికారి శ్రీదేవి, జ్యోతి,సీసీలు రజిని కుమారి,హౌసింగ్ ఏఈ సౌమ్య,అకౌంటెంట్ బత్తుల శిరీష,మండల సమైక్య కార్యనిర్వహణ సభ్యులు ఈసీ యానిమేటర్ లు పాల్గొన్నారు.



## కాలువలకు, గుంటలకు పూర్వవైభం తీసుకువస్తా కమిషనర్ జి .శ్రావణ్ కుమార్

**కావలి పెన్ పవర్ జులై 6**



కావలి పటణంలో రిలీజ్ డేట్ వ్యాపారస్తులు మరియు ఆక్రమణదారులు గత వైసిపి ప్రభుత్వం లో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నందు వలన కావలిలో వర్షం పడగానే వర్షపు నీరు కాలువలో ప్రవహించకుండా డ్రైనేజీ అంతా ఆక్రమణలతో లతో నిండిపోయినందు, వల్ల చిన్నచినుకు పడిన కావలి పట్టణ రోడ్ల మీదకి మురికి మీరు ప్రవహించి మురికి కాలువల వలె రోడ్లు కాలువల వలె తలపిస్తుండడం గత రెండు మూడు రోజుల నుంచి చూస్తున్నాం అయితే ఎమ్మెల్యే ఆదేశాలకు మేరకు కావలి ఎక్కడైతే ఆక్రమణ చెరలో ఉన్న గుంటలు, కాలువలు వాటిని విడిపించి కాలువలు పూడికలు తీసి ఎవరైతే ఆక్రమించుకున్నారో ప్రభుత్వ స్థలాలు ఆ దిశగా కాలువలు తీసి వర్షం పడినప్పుడు కావలి పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్వవైభవాన్ని తీసుకొస్తామని కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



**పెన్ పవర్ పామూరు జూలై 6**

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శనివారం బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు బిజెపి కనిగిరి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, ఉమ్మడి శెట్టి శ్రీను ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండిశెట్టి రమణయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పూజా తప్పకుండా అమలు చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ముప్పైమూడేళ్ళకు పైగా కేంద్ర కేబినెట్ మంత్రిగా, దేశ ఉప ప్రధానమంత్రిగా జగ్జీవన్ రామ్ తీసుకున్న అసంఖ్యాక నిర్ణయాలు దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డాయి అన్నారు. బ్రిటిష్ వలసవాద సంకెళ్ళు తెంపి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని, సామాజిక సమానత్వం నిర్మించాలని జగ్జీవన్ రామ్ విద్యార్థి దశలోనే సంకల్పించుకున్నారు అని తెలిపారు. మూఢనమ్మకాలు, సామాజిక వివక్ష, అసమానతలు లేని స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ నిర్మాణం జగ్జీవన్ రామ్ దార్శనికతలో రూపుదిద్దుకుందని, స్ఫూర్తిదాత, ఆదర్శనీయుడు, అణగారిన వర్గాల హక్కుల మహానాయకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా ఉండాలని కొండిశెట్టి రమణయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జాజం చిన్న సుబ్బయ్య, ఉమ్మడి శెట్టి శ్రీను , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షునికి అభినందనలు తెలిపిన బట్టేపాటి అశోక్



**కావలి పెన్ పవర్ జులై 6**

కావలి పట్టణ ఆర్యవైశ్య నూతన అధ్యక్షునిగా ఎన్నికైన తట్టవర్తి రమేష్ ను శనివారం కావలి సీనియర్ టిడిపి నాయకులు బట్టేపాటి అశోక్, ఆనంద్, రిపోర్టర్ సాయి బ్రహ్మ మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం శాలువాతో సత్కరించి ,బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. అనంత మాట్లాడుతూకావలి పట్టణంలో అత్యధికంగా ఆర్యవైశ్యులు ఉండడం మన పట్టణంలో కీలకమైన వర్గం ఆర్యవైశ్యుల సంఘానికి అధ్యక్షులుగా తట్టవర్తి రమేష్ నియమించడం చాలా సంతోషకరం అని తెలిపారు. ఆర్యవైశ్యులకి కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి సహకారంతో అన్ని విధాల సమస్యలు వాటి పరిష్కారం చూపాలని సూచించారు.

# జంతువులను రక్షిస్తూ, రక్షణ పొందుదాం...

**కుక్కల కారణంగా వచ్చే రాబిష్ వ్యాధికి మొదటిసారిగా వ్యాక్సిన్ ను కనుగొనడంతో ఆరోజును గుర్తుంచేందుకు జోనోసిస్ డే జరుపుకుంటారు....**

**పెంపుడు జంతువులు ఆడుకోవడానికి, ప్రేమించడానికి ఎంత మురిపంగా ఉంటాయో, నిర్లక్ష్యంగా ఉంటే వాటితో అంతే ప్రమాదం ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త......**

**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి...**

**గిద్దలూరు పెన్ పవర్ జులై 6**

చాలామంది పెంపుడు జంతువులను పెంచుకుంటారు.వ్యవసాయ కుటుంబాలలో పెంపుడు జంతువులు ఎక్కువగా ఉంటాయి.కొంతమంది సరదాగా, మరికొందరు ఉపాధి కోసం జంతువులను పెంచుకుంటారు.జునోటిక్ అనే ఇటాలియన్ పదం నుంచి పుట్టినదే జునోసిస్. జంతువుల నుంచి మనుషులకు... మనుషుల నుంచి జంతువులకు సంక్రమించే వ్యాధులనే జునోసిస్ అంటారు. ఇలాంటి వ్యాధులను ఇప్పటివరకు 100కు పైగా గుర్తించారు. వీటిలో రేబీస్ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూపరెడ్డి పేర్కొన్నారు జనవిజ్ఞాన వేదికపై జరిగిన కార్యక్రమంలో స్వరూపరెడ్డి పాల్గొని ప్రసంగించారు. లూయిస్ పాశ్చర్ అనే శాస్త్రవేత 1885 జూలై 6వ తేదీన మొట్టమొదటి సారిగా యాంటీ రేబీస్ టీకాను వేసి సఫలీ కృతులయ్యారని. కాపలా.. కాలక్షేపం.. హోదా.. ఆత్మీయత.. ఒంటరితనం.. కారణం ఏదైనా మనిషికి జీవన గమనంలో పెంపుడు జంతువులు భాగమయ్యాయని. పెంపుడు జంతువులు కనబరిచే విశ్వాసం దాని పట్ల మనం ఏర్పర్చుకొనే ఆత్మీయత మనసుకు ఎంతో ఉల్లాసాన్ని ఇస్తుందన్నారు. మనిషి జంతువు మధ్య ఇలాంటి అనుబంధం ఏర్పడితే అది కలకాలం కొనసాగుతుందని. వీటి సంరక్షణ విషయాల్లో అవగాహన లేకపోవడంతో తెలియకుండానే ఈ బంధం వెనుక ప్రాణాలు హరించే ప్రమాదం ఉందన్నారు. వాటిపై ప్రేమను పెంచుకోవడం ఎంత అవసరమో, అందుకు తగ్గ జాగ్రత్తలు తీసుకోవడం అంతే అవసరం అన్నారు. జంతువులు, పక్షులకు సంబంధించిన కొన్ని వ్యాధులు మనుషులకు సంక్రమించి సాధారణ సమస్యలతో పాటు ప్రాణహాని కలిగించేంతటి పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. ఈ కారణంగా జంతువులు, కోళ్లు, పక్షులు పెంచేవారు, ప్రయోగశాలలు, వ్యాధి నిర్ధారణ కేంద్రాల్లో పనిచేసేవారు, పశువుల దవాఖానల సిబ్బంది ఈ జునోసిస్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుఅన్నారు. జునోటిక్ వ్యాధుల్లో అంత్రాక్స్ ప్రాణాంతకమైనదని. ఈ వ్యాధి పచ్చి గడ్డి ద్వారా పశువులకు సంక్రమిస్తుంది.





గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. మూగ జీవాల ద్వారా సోకే వ్యాధులో మరొకటి ర్యాబీస్. పిచ్చి కుక్క, నక్క, ముంగీస, తోడేలు కాటుతో ఈ వ్యాధి వస్తుందని.వైరస్ ద్వారా వచ్చేవి మెదడు వ్యాపు, మ్యాడ్‌కౌ, గాలికుంటు వ్యాధి, బ్యాక్టీరియా ద్వారా బ్రూపెల్లోసిస్, క్షయ, సాల్మొనెల్లోసిస్, అంత్రాక్స్, గ్లాండర్స్, పరాన్నజీవుల వల్ల ఎంకైలో స్టోమియాసిస్, హైడాటియోసిస్, అలర్జీ, ఎగ్జిమా (గజ్జి), అమీబియాసిస్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. పూర్తిగా ఉడికిన మాంసాన్ని, గుడ్లను మాత్రమే తినాలని. వ్యాధి సోకిన పశువుల పాలను తాగకూడదు. అనుమానం ఉన్నప్పుడు పాలను బాగా మరిగించి తాగాలన్నారు పశువులు, జంతువులు, పక్షులు, కోళ్లకు కాలానుగుణంగా ఇవ్వాల్సిన వ్యాధి నిరోధక టీకాలను చేయించాలన్నారు.పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలని.పందులకు ఊరికి దూరంగా ఆవాసం ఏర్పాటు చేయాలన్నారు. పౌల్ట్రీఫారాలు, జంతు ప్రదర్శనశాలలు, సర్కస్ కంపెనీలు, డెయిరీ ఫారాల్లో పనిచేవారు, పశుపోషకులు, జంతు ప్రేమికులు వ్యక్తిగత పరిశుభ్రతపై మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు. మాస్క్ ధరించడం శ్రేయస్కరం. మృత జంతు కళేబరాలను లోతైన గోతిలో సున్నం చల్లి పూడ్చివేయాలన్నారు. జంతు ఆవాసాలను క్రిమిసంహారాలతో శుభ్రం చేయాలని. కాస్త అప్రమత్తతతో జంతువుల నుంచి సంక్రమించే వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చు.వాటిని కూడా కాపాడ వచ్చు అన్నారు.

## పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాల బహుకరణ



**పెన్ పవర్, కంభం జులై 6**

పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని దయగల దాతలు విద్యార్థినీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు విద్యాసామాగ్రిని అందించడం అభినందనీయం. కంభంమండలంలోని ఎన్ఆర్ తురిమెళ్ళ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మార్కాపురం మూర్తి బుక్ స్టాల్ యాజమాని చల్ల పవన్ కుమార్ శనివారం రాత పుస్తకాలు బలపాలు పెన్సిల్లు తదితర విద్యా ఉపకరణాలను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్నకేశవుల. భాస్కర్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని అందించడం దాతల సహృదయానికి నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చెన్నకేశవులు భాస్కర్ నాయుడు ఉపాధ్యాయురాలు పి.వి.ఎన్ కళ్యాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జనరల్ మర్చంట్ ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షులుగా గర్రె వెంకటేశ్వర్లు

**పెన్ పవర్, కంభం జులై 6**



కంభం జనరల్ మర్చంట్ అండ్ ఫ్యాన్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా గర్రె వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జనరల్ మర్చంట్ ఫ్యాన్సీ అసోసియేషన్ కలిసి గౌరవ అధ్యక్షులను సభ్యులను ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు వారు చెప్పారు. సెక్రెటరీగా పరిటాల రాధాకృష్ణ జాయింట్ సెక్రటరీగా కాకుమాను నాగార్జున ట్రెజరర్ గంగిశెట్టి శ్రీనివాసులు పలువురు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులకు అసోసియేషన్ సభ్యులందరూ హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అసోసియేషన్ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సమస్యలు పరిష్కరించేందుకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. వ్యాపారులు కూడా ప్రతి ఒక్కరితో సోదర భావంతో ఉండి తమ వ్యాపార కార్యక్రమాలు నిర్వహించుకోవాలని కోరారు.

## రైతులకు అందుబాటులో వరి విత్తనములు



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 6**

పిట్టలవానిపాలెం మండలం లో అల్లూరు రైతు సేవా కేంద్ర పరిధిలో అలకాపురం గ్రామంలో వ్యవసాయ శాఖ వారు కేజీ ఒక్కంటికి రూ 5/ల సబ్సిడీ పై అందిస్తున్న బిపిటి 5204, ఎంటియు 1224, ఎంటియు 1061 వరి విత్తనములు అందుబాటు లో ఉన్నవని వ్యవసాయ విస్తరణ అధికారి జివి శేషమ్మ తెలిపారు. బిపిటి 5204 మరియు ఎంటియు 1224 రకముల పూర్తి ధర కేజీ ఒక్కంటికీ రూ 41.80 ల లో సబ్సిడీ 5/ల పోగా రైతు చెల్లిచవలసింది రూ.36.80 అని, ఎంటియు 1061 రకము పూర్తి ధర కేజీ ఒక్కంటికీ రూ 39.80 ల లో సబ్సిడీ 5/ల పోగా రైతు చెల్లిచవలసింది రూ.34.80 అని తెలిపారు. 2024-25వ సంవత్సరానికి గాను పంట సాగుదారుల హక్కు పత్రాలు(%ఘ్బుష్ట్రు%)ను రెవెన్యూ శాఖ వారు అందిస్తున్నారని , ఈ పత్రాలు ఈ -ఈ పంట లోను, ప్రకృతి వైపరీత్యాల సమయం లోను, ధాన్యం అమ్మకాల సమయంలోనూ ఎంతో ఉపయుక్తం గా వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మంతెన గంగరాజు, బేతాళం అచ్యుతరామరాజు, పెనుమత్సమూర్తి రాజు, గాదిరాజు మురళి రాజు, వేగిరాజు శివ, దండు రామకృష్ణంరాజు మరియు గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఏ దీప్తి, రైతులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం..

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 6**

బాబు జగ్జీవన్ రామ్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అని బాపట్ల ప్యాడిసన్ పేట సంఘస్తులు పేర్కొన్నారు. పట్టణంలోని పదో వార్డు ప్యాడిసన్ పేట సంఘస్తులు అంత కలసి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘస్తులు మాట్లాడుతూ జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, ఒ మంచి సంఘ సంస్కర్త, రాజకీయవేత్త అని తెలిపారు.బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు.అతను బాబూజీగా ప్రసిద్ధుడు అని తెలియజేసారు.భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు.1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని పేర్కొన్నారు. నేటి యువత ప్రతి ఒక్కరూ ఆ మహనీయుడు ఆశయాలలో నడుస్తూ యువత మంచి మార్గాలను ఎంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ



మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీ వేమవరపు విజయ్ కుమార్ శ్రీ బక్క రోశయ్య మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు పులి రవిబాబు గడ్డం ఇస్సాక్ గుడిపాటి డానియల్ పాస్టర్, జెన్నిపోగు రత్న కుమార్ మాసిపోగు అయిల్, బోడి పోగు కొండయ్య,గుత్తి మోషే తాళ్లూరి ఫిలిప్ బెజవాడ హనూక్ బెజవాడ సన్నీ జమ్మలమూడి రాజేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు గ్రామస్తులు పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డాక్టర్ మధుసూదన ప్రసాద్ యాత్రకు సంఘీభావం





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 6**

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన,బిజెపి పార్టీల కూటమి 164 సీట్ల భారీ విజయాన్ని సాధించిన సందర్భంగా కొల్లూరు లాక్ సెంటర్ వినాయకుడు గుడి నుండి తిరుమల- తిరుపతి దేవస్థానం" వరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మరియు కొల్లూరు మండల మాజీ ఎంపీపీ డా కనగాల మధుసూ ధన ప్రసాద్ నాయకత్వంలో 14 రోజులు 400 కిలోమీటర్లు చేసే మహాపాదయాత్ర లో 60 మంది కొల్లూరు మండలం నుంచి తిరుపతి వరకు నడుస్తున్నారు. పాదయాత్ర ప్రారంభించి శనివారం నాటికి 6వ రోజుకు చేరింది.వల్లూరు నుంచి జరిగే మహా పాదయాత్రకుభట్టిప్రోలుకు చెందిననాయకులు వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లిఖార్జున రావు, మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ కనపర్తి సుందర రావు, భట్టిప్రోలు మండల పార్టీ మాజీ కన్వీనర్యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి పోకూరి సురేంద్ర, చౌందోలు యుగంధర్, టి కృష్ణ మోహన్. డి గోపాలం సంఘీభావం తెలియచేశారు.

## ప్రారంభమైన శ్రీ వారాహి దేవి నవరాత్రులు

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 6:**


ఆషాడ శుద్ధ పాడ్యమి మొదలుకుని నవమి (6 -15వ తేదీ) వరకు వారాహి నవరాత్రులు దేశమంతటా జరుపుకుంటారని ఆధ్యాత్మికవేత్త అల్లం వెంకటేశ్వరరావు తెలిపారు.శనివారం భట్టిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత హేమ విఠలేశ్వర స్వామి దేవాలయంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఈ దేవాలయంలో శనివారం నుండి నవరాత్రులు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. వారాహి దేవి లలితా దేవి యొక్క సర్వ సైన్యాధ్యక్షురాలు అన్నారు.వారాహి దేవిని ఆరాధిస్తే మానవ జీవితంలో ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు. అహంకారం తగ్గుతుందని,కష్టాల్లో ఉన్నవారు,భూ సంబంధిత తగాదాలు ఉన్నవారు, న్యాయస్థానాల కేసుల లో చిక్కుకున్నవారు, అమ్మను ఆరాధిస్తే పరిష్కారం జరుగుతుందన్నారు. వారాహి దేవి సస్య దేవత అన్నారు. రైతులు వారాహిని ఆరాధించడం ద్వారా పంటలు సమృద్ధిగా పండి దిగుబడులు సమృద్ధిగా పొందవచ్చు అన్నారు.దీర్ఘకాలిక వ్యాధుల నుండి కూడా అమ్మవారు ఉపశమనం కలిగిస్తారని పేర్కొన్నారు.ఈ మేరకు అమ్మవారిని స్థానిక హేమా విటలేశ్వర స్వామి వారి దేవస్థానంలో బాలా త్రిపుర సుందరి సమాజం,గాయత్రీ పరివార్ సంయుక్త ఆధ్వర్యంలో నవరాత్రులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కె.వి.రామారావు, తూనుగుంట ఝాన్సీ వాణి,బి వాణి,కే లక్ష్మి, కే నాగలక్ష్మి, బాల శివ పార్వతి,వెంకట నరసమ్మ,ఎం ఝాన్సీల సహకారంతో నవరాత్రి పూజలు జరుగుతాయని తెలిపారు.



## ఉచిత ఇసుక నూతన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం

# అమలులోకి తెచ్చింది

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి




**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 6**

ఇసుక నూతన విధానంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో శనివారం జరిగింది. ఇసుక వనరులు ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇసుక పాత విధానం లోభిష్ఠంగా ఉందని ప్రభుత్వం గుర్తించి ఇసుక కొరకు ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజలందరికీ ఇసుకను అందుబాటులోకి తెచ్చిందన్నారు. జి సి కె ఎస్ ఏజెన్సీల నుంచి ఇసుక స్టాక్ పాయింట్లను స్వాధీనం చేసుకోవాలని ఆర్ డి వో లు, తహసిల్దార్లను ఆదేశించారు. మండల స్థాయిలో ప్రత్యేక టీములు నియమిస్తామన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఇసుక తీసుకువెళ్లడానికి ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ఈనెల 8వ తేదీ సోమవారం నుంచి ఉదయం 6 గంటల నుంచి ఇసుక వినియోగదారులకు ఉచితంగా ఇవ్వనుందన్నారు. రేవుల వద్ద వాహనంలోకి ఇసుక లోడింగ్ ఖర్చు, ప్రయాణ ఖర్చులు మాత్రమే ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజల కొరకు మైన్స్ అండ్ జియాలజీ వెబ్ సైట్ లో పూర్తి వివరాలు ఉంచామన్నారు. వినియోగదారులు తమ ఆధార్, ఇతర ధ్రువీకరణ పత్రాలను చూపి ఇసుక తీసుకోవచ్చున్నారు. జిల్లాలోని ఆరు ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద 72,736 మెట్రిక్ టన్నులు ఇసుక విక్రయానికి సిద్ధంగా ఉందని చెప్పారు. వినియోగదారుడి నుంచి డిజిటల్ పేమెంట్ కు మాత్రమే అనుమతి ఉంటుందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి స్పష్టం చేశారు. ఒక వ్యక్తికి ఒక రోజులో కేవలం 20 టన్నులు మాత్రమే తీసుకు వెళ్ళడానికి అనుమతిస్తామన్నారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా, భవన నిర్మాణదారులకు భారం లేకుండా ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇసుక నూతన విధానం అమలులోకి వచ్చినందున అక్రమాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నల్ల బజారులో ఇసుక అక్రమ విక్రయాలు అరికట్టాలన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే అధికారులు చర్యలు తీసుకోవాలని, లేకుంటే అధికారులే బాధ్యులన్నారు. ఉచిత ఇసుక విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇకనుంచి ఇసుక నిరంతరం అందుబాటులో ఉంటుందనే విషయాన్ని ప్రజలకు తెలపాలన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సచివాలయం సిబ్బందిలో ఒకరిని స్టాక్ పాయింట్ల వద్ద నియమించాలన్నారు. 24 గంటలపాటు పోలీసులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద వాహనాలలోకి లోడింగ్ చేసినందుకు కేవలం రూ.20 లు ధరను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం బాపట్ల మండలం మార్కెట్ యార్డ్ లోని ఇసుక స్టాక్ పాయింట్ లో 15వేల 450 మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. వేటపాలెం జాతీయ రహదారి వద్ద స్టాక్ పాయింట్ లో 4,053 మెట్రిక్ టన్నుల ఇసుక, అద్దంకి మండలం అనమనమూరు స్టాక్ పాయింట్ లో 10374 మెట్రిక్ టన్నులు, అద్దంకి తిమ్మాయపాలెం స్టాక్ పాయింట్ లో 5,103 మెట్రిక్ టన్నులు, మార్టూరు స్టాక్ పాయింట్ లో 2,897 మెట్రిక్ టన్నులు, కొల్లూరు మండలం జువ్వలపాలెంలో స్టాక్ పాయింట్ లో 34,859 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద దస్త్రాలు పక్కాగా ఉండాలని సూచించారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, గనుల శాఖ ఏడి రాజేష్, డిపిఓ సురేష్, డిపిఓ రవికుమార్, ఆర్డీవోలు, డి.ఎస్.పిలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దటమే లక్ష్యం

**కందుకూరు పెన్ పవర్, జూలై 6:**

విద్యార్థులకు విద్యా బుద్ధులతో పాటు మంచి నడవడికలు నేర్పడం ద్వారా వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యం అని స్థానిక కందుకూరు లోని విజ్ఞాన్ విహార్ విద్యాసంస్థల కరెస్పాండంట్ ఘట్టమనేని హరిబాబు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం



ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే జవహర్ నవోదయ 2023-24 పరీక్ష లో తమ స్కూల కు చెందిన 6వ తరగతి ఎస్.దావంజోష్ అనే విద్యార్థి కి సీటు రావడం పట్ల అయన హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అయన విద్యార్థిని,టీచర్ లను అభినందించారు.

## నేడు చైనా పర్యటన - అభివృద్ధి విశేషాలపై సదస్సు..

– పాల్గొననున్న మార్క్సిస్టు పత్రిక ఎడిటర్ ఎస్.వెంకట్రావు



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్ ,ఒంగోలు, జులై,6**

ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 'చైనా పర్యటన – అభివృద్ధి విశేషాలపై' సదస్సు సుందరయ్య భవన్‌లోని సూరారెడ్డి సీతారావమ్మ మీటింగ్ హాలులో ఆదివారం సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి మారెళ్ళ సుబ్బారావు, టి.భక్తసింగ్ రాజు, బత్తుల ముసలా రెడ్డి ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ నాయకులు, వారి మిత్రులు 11 మంది బృందం ఇటీవల చైనాలో పర్యటించి వచ్చిందని, పర్యటన విశేషాలు వివరించటానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. చైనా పర్యటన – అభివృద్ధి విశేషాలపై జరిగే సదస్సులో వక్తగా మార్క్సిస్టు పత్రిక సంపాదకులు ఎస్.వెంకట్రావు పాల్గొంటారన్నారు.కార్యక్రమంలో నగరంలోని మేధావులు, ప్రజలు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## పల్లికోనలో బాబు జగజీవన్ రామ్ వర్ధంతి వేడుకలు





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 6**

బాబు జగజ్జివన్ రామ్ 38వ వర్ధంతి సందర్భంగా గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖై తేపల్లి షాలెం రాజు ఇంటిదగ్గర ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు ఆధ్వర్యంలోజగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చిలుమూరు రఘు, కొమ్ము జోష్ కుమార్, పులివర్తి రాజ్ కిషోర్, రావూరి నవీన్,నన్నే పాముల రామస్వామి, చిరుమూరుధర్మ తేజ,పులివర్తి నాగరాజు,కత్తి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి రజని నా పొలాన్ని కబ్జా చేశారు

**నా పొలం నాకు ఇప్పించండి –బాధితుడు శ్రీరామ్ వెంకటేశ్వరరావు చిలకలూరిపేట రూరల్ సీఐ కి పిర్యాదు.**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 06:**

పట్టణంలోని పసుమర్తి గ్రామానికి చెందిన శ్రీరామ్ వెంకటేశ్వరరావు అను వ్యక్తి పసుమర్తి గ్రామశివారులో వున్న తనకు చెందిన ఒక ఎకరం పొలాన్ని మాజీమంత్రి రజని, వారి అనుచరులతో తన పొలం కబ్జా చేశారని, తన పొలం తనకు ఇప్పించాలని బాధితుడు చిలకలూరిపేట రూరల్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. బాధితుడు చెప్పిన వివరాల ప్రకారం తన తండ్రి 1987వ సంవత్సరంలో పసుమర్తి గ్రామ శివారులో ఒక ఎకరం పొలం కొన్నారని, అప్పటి నుండి ఆ పొలం తమ ఆధీనంలో వుందని పేర్కొన్నారు. ఆ పొలం అప్పటి నుండి నేటి వరకు యూనియన్ బ్యాంకులో తనఖాలో వుందని వివరించారు. అయితే మాజీమంత్రి విడదల రజని మద్దినగర్ లో ఒక కంపెనీ కొనుగోలు చేసిందని, ఆ కంపెనీ ముందు ఆక్రమణలు 34 కుటుంబాలు వున్నాయని వారు ఖాళీ చేయకపోవటంతో తనపొలంలో ఒక్కొక్కరికి సెంటు పాతిక (1.25సెంటు) చొప్పున తప్పుడు రిజిస్ట్రేషన్ల ను చేసిందని అన్నారు. దీని తాలూకు తనకు ఏటువంటి డబ్బు చెల్లించలేదని తెలిపారు. అంతే కాక ఈ విషయం బయటకు చెబితే చంపుతామని బెదిరించినట్లు ఆయన తెలిపారు. తన పట్టాదారు పాసుపుస్తకాలు రద్దు చేయకుండా తను హైకోర్టు నుండి స్టే కూడా తెచ్చుకున్నాను అని తెలిపారు. అయితే తమ గ్రామంలో రైతుల వద్ద లంచంగా తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వటంతో తాను కూడా స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలును కలువగా వారు చిలకలూరిపేట రూరల్ సీఐ ని కలవమని చెప్పటంతో నేడు పిర్యాదు చేసానని అన్నారు. సీఐ తనకు న్యాయం చేస్తారని తెలిపారని అన్నారు.

## టిడిపి కార్యాలయంలో జగ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 06**

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు కొండా వీరయ్య అధ్యక్షతన జగ్జీవన్ రాం వర్ధంతి కార్యక్రమము నిర్వహించటం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఇనగంటి జగదీష్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు పటాన్ సమద్ ఖాన్ జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూల మాలలు వేయటం జరిగింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి ,పట్టణ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి గట్టుపల్లి మణిక్యారావు పూల మాలలు వేయటం జరిగింది. పలువురు నాయకులు, కార్యకర్తలు కొబ్బరికాయలు, పులామాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జగ్జీవన్ రాం,"స్వాతంత్ర్య సమర యోధుడు అని, సంఘ సంస్కర్త,రాజకీయవేత్తగా, బాబూజీగా ప్రసిద్ధి చెంది. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించిన, బాబూ జగ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ వర్ధంతి కార్యక్రమము నిర్వహించటం చాలా సంతోషం గాను ,వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం నాయకులు నడవాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో గల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొనడం జరిగింది.



# ముందు,జాగ్రత్తలు పాటించినట్లయితే డెంగ్యూను నివారించవచ్చు..

**జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్, జిల్లా మలేరియా శాఖ అధికారి మాధవి లత..**

**దోమ కాటువల్ల సంభవించే డెంగ్యూ వ్యాధి అత్యంత ప్రమాదకరం..**

**పరిసరాలు శుభ్రముగా ఉంచుకోవాలి.**

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,6**





జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమారు మరియు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మాధవి లత డెంగ్యూ జ్వరాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పత్రిక ప్రకటనలో తెలియజేశారు.వచ్చే వర్షాకాలంలో దోమలవలన అనేక రకాల వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందువలన ముందు జాగ్రత్తలు పాటించినట్లు అయితే ఈ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.ముఖ్యముగా దోమ కాటువల్ల సంభవించు డెంగ్యూ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని అన్నారు.ప్రాథమిక స్థాయిలోనే కొన్ని నివారణ పద్ధతులు పాటించినట్లు అయితే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చు.దోమకాటు ద్వారా ఆకస్మికంగా జ్వరంతో కూడిన కీళ్ళ నొప్పులు, కండరాల నొప్పులు, కంటి లోపలిభాగంలో నొప్పులు ఉంటే డెంగీ కావచ్చు.ఇది ఆడ ఈడిస్ దోమ ద్వారా వ్యాపిస్తుంది. ఈడిస్ దోమ పైన తెల్లని చారలు ఉంటాయి. దీనిని టైగర్ దోమ అని కూడా అంటారు.ఈ దోమలు ఇంటిలోపల,ఆవరణలోను ఉంటాయి.పగటిపూట ఎక్కువగా కుడతాయి.అవి ఎక్కువ దూరం (600 మీటర్లలోపు) ఎగరలేవు. డెంగీ వైరస్ ఇన్ఫెక్ట్ అయిన దోమలోనే కాకుండా దోమ గుడ్లలో కూడా ఈ వైరస్ ఉంటుంది,కాబట్టి త్వరితగతిన ఎక్కువ మందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుంది.ఈ దోమ మంచినీటిలోనే గుడ్లు పెడుతుంది. దేని వలన వస్తుంది డెంగీ వ్యాధి కలగ చేసే వైరస్ 4 రకాలు ఉంటాయి.1.ఈ వైరస్ వలన ఒకటి కంటే ఎక్కువసార్లు కూడితే డెంగీ వ్యాధి రావచ్చు ఎలా మొదలవుతుంది అంటే డెంగీ వైరస్ ఇన్ఫెక్ట్ అయిన దోమకాటు తరువాత 3 నుండి 14 రోజులలో డెంగీ రావచ్చు.వ్యాధి లక్షణాలు:ఆకస్మికంగా జ్వరం, విపరీతమైన కండరాలు,కీళ్ళు,కళ్ళ నొప్పులు,వాంతులతో డెంగీ వ్యాధి మొదలవుతుంది.కొంతమందికి శరీరంపై ఎర్రటి దద్దుర్లు, చిగుళ్ళ నుండి రక్తస్రావం ఉండవచ్చు.డెంగీ వ్యాధి మూడు రకాలుగా బయటపడవచ్చు.

1) డెంగీ జ్వరం 2) డెంగీ హెమరేజిక్ జ్వరం 3) డెంగీ షాక్ సిండ్రోమ్.డెంగీ వైరస్లో ఇన్ఫెక్ట్ అయితరువాత సాధారణంగా 80% మందికి దానంతట అదే తగ్గిపోతుంది.వీరికి దద్దుర్లు వచ్చిన సమయంలో రక్తం ప్లేట్లెట్లు తగ్గినా తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటారు.మిగతా రెండు రకాలలో ఈ ప్లేట్లెట్లు బాగా తగ్గటం వలన వీరికి ఆసుపత్రిలో చికిత్స అవసరం అని అన్నారు.

2.నిర్ధారణ పరీక్షలు: డెంగీ జ్వరం నిర్ధారించడానికి మొదటి వారంలో ర్యాపిడికిట్ ప్రిజమ్ప్ టెస్ట్ పిహెచ్సి మొదలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో చేస్తారని,రెండవ వారంలో వ్యాధి తీవ్రతను బట్టి ధృవీకరణ పరీక్ష ఎమ్ఎసి ఎలీసా రక్త పరీక్ష చేస్తారనీ,ఈ పరీక్షలో ధృవీకరింతితేనే అది డెంగీగా నిర్ధారణ అవుతుందని అన్నారు.చికిత్స:డెంగీ వ్యాధి వచ్చిన వారికి 80% సపోర్టివ్ ట్రీట్మెంట్ తో తగ్గుతుంది. మిగతా 2 రకాలు వచ్చిన వారికి సుపత్రులలో ప్లేట్లెట్లు ఎక్కించివలసి వస్తుంది. గర్భిణీ స్త్రీలు,చిన్న పిల్లలు ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిలో ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.కాబట్టి త్వరితగతిన చికిత్స చేయించుకోవాలి. 3.నివారణ చర్యలు: ప్రజలు చేయవలసినవి ఇంటిలోపల మరియు ఆవరణలో ఎక్కడా మూత లేకుండా కొద్దిగా నీళ్ళు కూడా నిలువ ఉండకూడదు.(ఉదాహరణకు విరిగిపోయిన పెంకులు,పూల కుండీక క్రింద, కొబ్బరి చిప్పలు,మొదలగు ఇంటిలో నీరు నిల్వ ఉంచవలసి వస్తే, తప్పనిసరిగా మూత పెట్టి ఉంచాలి. వారానికి ఒకసారి అన్ని నిల్వ నీరు పారబోసి,పాత్రలన్నీ శుభ్రంగా తుడిచి పెట్టుకోవాలి.నీళ్ళ కుంటల్లో ప్రభుత్వ యంత్రాంగంతో గంబూజియా చేపలు వేయించుకోవాలి.ఇంటిలో లేదా ఆవరణలో మస్కిటో రిపెల్లంట్ మొక్కలు(ఉదాహరణకు బంతి, పుదీనా మొదలగు) పెంచుకోవాలి.ఇల్లు మరియు అవరణ రోజుకి రెండుసార్లు శుభ్రపరచుకోవాలి.డెంగీ అని అనుమానం వచ్చిన వెంటనే పట్టణ లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిక్ష చేయించుకోవాలని అన్నారు.

4. చేయకూడనివి: వర్షపు నీరు పరిసరాలలో నిలువ ఉంచడం నిలువ నీరు, ట్యాంకులు మూతలు లేకుండా ఉంచడం.మొక్కల ఉన్న పరిసరాలలో చెత్తా చెదారం చేయడం.డెంగీ నిర్ధారణ అయిన ఇంటిలో మరియు చుట్టు ప్రక్కల 50 ఇళ్ళ లోపల దోమల నివారణ మందుతో పిచికారీ చేయాలని, అలానే వారానికి ఒకసారి ఫాగింగ్ చేయాలని జిల్లా వైద్య అధికారులు తెలియచేశారు.

# మోపాడు రిజర్వాయర్ ఆధునీకీకరణ పనులు వేగవంతం చేయాలి

**డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి శాసనసభ్యులు.**







**పెన్ పవర్ పామూరు జూలై 06**

మండలంలోని మోపాడు రిజర్వాయర్ ఆధునికీకరణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఇరిగేషన్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం మోపాడు రిజర్వాయర్ ను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇరిగేషన్ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 2021లో నీటి లీకేజి ప్రాంతాన్ని, అలుగు ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. జైకా నిధులతో చేపట్టిన పనులు, పెండింగ్ పనులపై ఇరిగేషన్ ఎస్ఈ నాగమురలీమోహన్రావు, డీఈ బి.రవిలతో చర్చించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రిజర్వాయర్లో జంగిల్ క్లియరెన్స్చేపట్టాలన్నారు. అదేవిధంగా రిజర్వాయర్ కట్ట వెడల్పు, పూడికతీత పనులను ప్రతిపాదనలు పంపి పనులను చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రధాన తూము లాక్ మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన చేయించాలని రిజర్వాయర్ నీరు వచ్చేలోగా పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బొట్లగూడూరు కు చెందిన రైతులు తాము మినుము సాగుచేశామని ఒక్క తడి నీళ్లు ఇప్పించాలని రైతులు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కో ఉగ్ర నరసింహారెడ్డి, అధికారులను కోరారు. అదేవిధంగా తూర్పు కట్టకిందపల్లె, పుట్టంనాయునిపల్లె కు చెందిన రైతులు రిజర్వాయర్ ప్రదాన కాల్వపై పొలాల్లోంచి రాకపోకలకు వీలుగా బ్రిడ్జి నిర్మాణం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, ఏ.ఈ. శ్రీనివాసులు, మద్దిశెట్టి శ్రీధర్, గంజిగుంట్ల సుబ్బారెడ్డి, అడుసుమల్లి పభాకర్, ఇర్రి కోటిరెడ్డి, ఎం హుస్సేన్ రావు యాదవ్, గుంటుపల్లి శ్రీనివాసులు, దేవరపు మాల్యాద్రి పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్ర జోనోసెస్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్..





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,6**

ఒంగోలు నగరంలోని 14వ డివిజన్ సంతపేట లో వున్న పశువుల హాస్పిటల్ లో రాష్ట్ర జోనోసెస్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన పెంపుడు జంతువులుకు వ్యాక్సినేషన్ కార్యక్రమంను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మరియు షేక్ రియాజ్ లు పెంచారు.ఈ సందర్బంగా జనార్ధన్ మాట్లాడుతూ జూనోటిక్ వ్యాధుల ప్రమాదంపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 6 న ప్రపంచ జూనోసెస్ డే (వరల్డ్ జూనోసెస్ డే)నిర్వహించబడుతుందని అన్నారు.జూనోటిక్ వ్యాధికి వ్యతిరేకంగా అవగాహన పెంచడానికి మనం ప్రతిసంవత్సరం ఈ రోజున గుర్తుచేసుకుంటున్నామని తెలిపారు.ఆధునిక సమాజంలో ప్రతి ఇంటిలోనూ పెంపుడు జంతువులు కనిపిస్తున్నాయి. అయితే పెంపుడు జంతువులతో ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా లేకుంటే మన ప్రాణాలకూ ముప్పు తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.పెంపుడు జంతువుల నుంచి మనుషులకు వ్యాధులు సంక్రమించకుండా అవగాహన కల్పించేందుకు ఏటా జూలై 6న ప్రపంచ జునోసిస్ డే ను నిర్వహిస్తుంటారని,మూగజీవాల పెంపకంలో అవగాహనతో పాటు అప్రమత్తత ఎంతో అవసరమని,కాబట్టి ఒంగోలు నగరంలోని మూగ జీవాలు వున్న ప్రతిఒక్కరు ఈ వ్యాక్సిన్ ను ఉపయోగించుకోవాలి అని జనార్దన్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఎమర్జెన్సీ లాండింగ్ రోడ్డు వద్ద దారుణ హత్య

**వివాహేతర సంబంధం కారణం అంటున్న పోలీసులు**

**సంఘటన ప్రదేశాన్ని పరిశీలించిన పోలీస్ అధికారులు**

**సింగరాయకొండ, పెన్ పవర్ జులై 6**



వివాహేతర సంబంధం కారణంగా సింగరాయ కొండ సమీపం లో 16 వ నంబర్ జాతీయ రహదారి ఎమర్జెన్సీ లాండింగ్ రోడ్డు వద్ద జరిగిన వ్యక్తి మృతి కి వివాహేతర సంబంధం గా పోలీస్ లు దర్యాప్తు చేపట్టారు. శనివారం ఉదయం సింగరాయకొండ పోలీస్ లకు అందిన సమాచారం మేరకు సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. పోలీస్ లకు అందిన సమాచారం మేరకు బై పాస్ రోడ్డు మార్గం లో ఒక మహిళ తో ఉన్న వివాహేతర సంబంధం ఈ సంఘటన కి దారి తీసినట్లు పోలీస్ లు భావిస్తూ విచారణ చేపట్టారు. జాతీయ రహదారి 16 లోని ఎమర్జెన్సీ లాండింగ్ రోడ్డు పక్కన రాత్రి సమయంలో లక్ష్మీ అనే మహిళ తో సన్నిహితంగా ఉండే గోపి నాగరాజు లు ఘర్షణ పడ్డ సందర్భంలో గోపి తలకు గట్టి దెబ్బ తగలడం తో అతను అక్కడికక్కడే మరణించాడని పోలీస్ లు భావిస్తున్నారు. సంఘటన ప్రదేశాన్ని పరిశీలించిన సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై తుళ్లూరు శ్రీ రాం లు తమ సిబ్బంది తో విచారణ చేపట్టారు. జాతీయ రహదారి పై జరిగిన సంఘటన తో అప్రమత్తం అయిన పోలీస్ సిబ్బంది సంఘటన కి దారి తీసిన పూర్వాపరాలు విచారించారు. సంఘటన సమాచారం అందుకున్న ఒంగోలు డి ఎస్పీ కిషోర్ బాబు సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. సింగరాయకొండ పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 6**

మనుగడ పంచ కర్మ ఆయుర్వేద వైద్యశాల వారి ఆధ్వర్యంలో జంగం రవిబాబు కుమారుడు జంగం మానస కుమార్ మరియు తమ్మన మల్లికార్జున్ రావు ఉన్నత పాఠశాల భట్టిప్రోలు 84 –85 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ పేదవారికి ఆహార పదార్థాలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.ప్రతి నెల ఆరవ తేదీన 300–350 మందికి ఉచితంగా అన్నదాన కార్యక్రమం జరుగటం బీదలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా,మరియు టిడిపి నాయకులు,గ్రామ పెద్దలు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖ ర్జీ జయంతి వేడుకలు



**చీరాల, జూలై 06,పెన్ పవర్**

భారతీయ జనతా పార్టీ సిద్ధాం త కర్తల్లో ఒకరైన శ్యామ్ ప్రసా ద్ ముఖర్జీ జయంతి వేడుకల ను, చీరాల లో ఘనంగా నిర్వ హించారు. భారతీయ జనతా పార్టీ చీరాల వారి ఆధ్వర్యంలో, గడియార స్తంభం వద్ద గల పార్టీ కార్యాలయంలో, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన యొక్క గుణ గణాలను, పార్టీ కి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో భారతీ య జనతా పార్టీ సీనియర్ నా యకులు బండారుపల్లి హేమం త్ కుమార్, మువ్వల వెంకట రమణారావు, మేడికొండ భ రణీరావు, అరవపల్లి కుమార్, కాకర్ల శ్రీ వెంకటేశ్వరరావు, శంక రశెట్టి నాగేశ్వర రావు, అవ్వారు హనుప్రసాద్, పింజల భరణి రావు,కాకుమాను సుబ్బారావు, బక్క మనోహర్ రెడ్డి, సుబ్బరా మయ్య, పులి నిరంజన్ తదిత రులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ తో ఇంటూరి భేటీ

**కందుకూరు పెన్ పవర్, జూలై 6**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఓ.ఆనంద్ తో కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు.నియోజకవర్గంలోని పలు సమస్యలపై, అభివృద్ధి కార్యక్రమాల పై కలెక్టర్ తో చర్చలు జరిపారు.



# ఎంపీలు, ఎమ్మెల్యేల సమన్వయంతో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

- మంత్రులు ఆనం, నారాయణ - ఎమ్మెల్యేలు, కలెక్టర్, జేసీతో ప్రత్యేక సమీక్ష
- త్వరలో జిల్లాకు రానున్న ఇరిగేషన్ మంత్రి దృష్టికి సోమశిల జలాశయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు
- హాజరైన ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, కావ్య కృష్ణారెడ్డి







**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు జులై 6**

ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యుల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం ఉదయం చింతారెడ్డిపాలెంలోని మంత్రి నారాయణ క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ తో మంత్రులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అందరూ సమన్వయంతో కృషి చేస్తామన్నారు. నియోజకవర్గాల్లోని సమస్యలపై ఎమ్మెల్యేలతో చర్చించి, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఒక అవగాహనకు వచ్చామన్నారు. ఒక మంచి వాతావరణంలో ఎమ్మెల్యేలతో సమీక్ష జరిగిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి వాతావరణం లోనే అందరం కలిసి జిల్లా అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన మొదలుపెట్టిందన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలు, ఇదివరకే ఉన్న పరిశ్రమల్లో కల్పించాల్సిన మౌలిక వసతులపై ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ తో చర్చించామన్నారు. త్వరలో జిల్లాకు రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని ఆహ్వానించామని, సోమశిల జలాశయంలో చేపట్టాల్సిన క్రస్ట్ గేట్ల మరమ్మత్తులు, ఆప్రాన్, రక్షణగోడ మొదలైన అభివృద్ధి పనులను మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. నెల్లూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధిని గాడిన పెట్టేందుకు చర్యలు చేపట్టామన్నారు. దగదర్తి ఎయిర్పోర్ట్, దుగరాజపట్నం పోర్టు, కిసాన్ సెజ్, కృష్ణపట్నం టర్మినల్ మొదలైన అనేక పారిశ్రామిక సంస్థల ఏర్పాటు పై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు చెప్పారు.

## రేపటినుండి నీటి సరఫరాకు అంతరాయం

### మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి



**కందుకూరు పెన్ పవర్, జూలై 6**

పట్టణంలోని ఎస్ఎస్ ట్యాంక్ ఫిల్టర్ బెడ్డు మరమ్మతుల కారణంగా సోమవారం నుంచి నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని కందుకూరు మున్సిపాలిటీ కమిషనర్ కేవి. కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరమ్మతులు పూర్తి అయ్యేందుకు పది రోజుల సమయం పడుతుందని అన్నారు. సోమవారం పాక్షికంగా, 9వ తేదీ నుండి 21వ తేదీ వరకు అదే సమయంలో రోజు మార్చి రోజు మంచినీరు యథావిధిగా వస్తుందని తెలిపారు. ప్రజలు గమనించి నీటిని పొదుపుగా వాడుకొని పురపాలక సంఘానికి సహకరించాలని కమిషనర్ కోరారు.

## చీరాల సెయింట్ ఆన్స్‌కు ప్రతిష్టాత్మక యన్.పి.టి.ఇ.యల్, స్వయం స్పెషల్ అవార్డు



**చీరాల, జూలై 06,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాల జి, ప్రతిష్టాత్మక స్వయం యన్. పి.టి.ఇ.యల్ వారి, యాక్టివ్ లోకల్ చాప్టర్ స్పెషల్ కేటగిరి ప్రాసెక్ట్ అవార్డు సాధించినట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామ కృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీ మంతుల లక్ష్మణ రావు లు సం యుక్తంగా తెలియజేశారు. స్వయం యన్.పి.టి.ఇ.యల్, మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసో ర్స్ అండ్ డెవలప్మెంట్, ఇండి యన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజి, మద్రాసువారిచే, నిర్వహిం చే ఆన్ లైన్ సర్టిఫికేషన్ కోర్సుల లోఇంజినీరింగ్ విద్యార్థులు రిజి స్టరై, ఆధునిక టెక్నాలజి సంబం ధించిన కోర్సులను, అభ్యసించ వచ్చుని, జనవరి 2024 నుండి, ఏప్రియల్ 2024 మధ్యకాలం లో,వారు నిర్వహించిన పరీక్షల లో,సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నుండి 563 మంది ఉత్తీర్ణత సాధించి,సర్టిఫికెట్లు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ పరీక్షలలో ఇద్దరికి గోల్డ్ మెడల్స్ 31మందికి సిల్వర్ మెడల్స్, 179 మందికి ఎలైట్ సిల్వర్ మెడల్స్ తో పాటు, 124 మంది సర్టిఫికెట్లు సాధించినట్లు కళా శాల ప్రిన్సిపాల్ తెలియజేశారు. దీంతో స్వయం యన్.పి.టి.ఇ. యల్, మినిస్ట్రి ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ అండ్ డెవలప్మెంట్, ఇం డియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టె క్నాలజి,మద్రాసు వారు, సెయిం ట్ ఆన్స్ కళాశాలను, లోకల్ యాక్టివ్ చాప్టర్గా గుర్తించి, కళా శాల సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ డాక్టర్ డి.వి.యన్. సుకన్య కు, సర్టిఫికెట్ ఆఫ్ అప్రి సియేషన్ ను అందజేశారన్నా రు. ఈ పరీక్షలలో అత్యధికం గా ఉత్తీర్ణత, అవార్డులు సాధిం చిన విద్యార్థులకు, కళాశాల యాజమాన్య ప్రతినిధులు అభినందనలు తెలియజేసి, ఇదేవిధంగా స్వయం యన్.పి. టి.ఇ.యల్ వారు నిర్వహించే పరీక్షలలో,మరిన్ని అవార్డులను సాధించాలని ఆకాంక్షించారు. ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన, యన్.పి.టి.ఇ.యల్ ఫ్యాకల్టి టీమ్ ని అభినందించా రు.ఈ సందర్భముగా స్వయం యన్.పి.టి.ఇ.యల్ వారు నిర్వహించే పరీక్షలలో, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకు లు, విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## పోలీస్ కళ్యాణ్ మండపమునకు దరఖాస్తుల ఆహ్వానం..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,6**

ప్రకాశం జిల్లా ఒంగోలులోని పోలీసు స్పోర్ట్స్, కమ్యూనిటి,కల్చరల్ సెంటర్ ను ఈ నెల 21.07.2024 నుండి 20.07.2026 వరకు రెండు సంవత్సరాల కాలపరిమితితో ఫ్లవర్ మరియు లైటింగ్ డెకరేషన్ కొరకు షరతులతో కూడిన టెండరు నిర్వహిస్తున్నట్లు పోలీస్ స్పోర్ట్స్ కమ్యూనిటీ మరియు కల్చరల్ సెంటర్ కమిటీ అధ్యక్షులు ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందుకుగాను పూర్తి వివరములతో కూడిన సీల్డ్ కవర్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి కలిగిన వారు ఫంక్షన్ హాల్ ఫ్లవర్ లైటింగ్ డెకరేటర్స్ తమ దరఖాస్తులను ఈ నెల 14 వ తేది లోపు ఒంగోలు లోని రిజర్వ్డ్ ఇన్స్పెక్టర్ (వెల్ఫేర్) కార్యాలయంలో అంద చేయవలసిందిగా కోరారు. ఏంపికైన వారికీ ఈ నెల 17 నుండి కమ్యూనిటీ హాలు ను అప్పగించడం జరుగుతుందని తెలిపారు.పూర్తి వివరాలకు 91211 02221 నంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

## శ్రీ గాయత్రి ఒలింపియాడ్‌లో ఘనంగా న్యూట్రి డీల్ కార్యక్రమం





**కందుకూరు పెన్ పవర్, జూలై 6**

పట్టణంలోని శ్రీ గాయత్రి ఒలంపియాడ్ పాఠశాలలో ఘనంగా న్యూట్రి - డీల్ - కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ రామకృష్ణారావు మాట్లాడుతూ ఇది భారతీయ సంస్కృతిలో గొప్ప చరిత్రను కలిగి ఉంది అని, ప్రపంచవ్యాప్తంగా ఆనందంగా ఉన్నారన్నారు. పండుగ సందడిగా మామిడి ప్రాముఖ్యతను కలిగి ఉంది ఉన్నారు. ఉలవపాడు మామిడి పండ్లకు దేశంలోనే మంచి గుర్తింపు ఉందన్నారు. ప్రీ ప్రైమరీ విద్యార్థి వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులందరూ పసుపు రంగు దుస్తులు ధరించి అనేక రకాల మామిడి పండ్లను తీసుకొచ్చి పండు పట్ల గౌరవాన్ని చాటుకున్నారు. మేనేజింగ్ డైరెక్టర్ భరద్వాజ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. విద్యార్థులందరూ మామిడి పండు దుస్తులు ధరించి పద్యాలు, ప్రసంగాలు, సాల్ట్ ఆర్ట్, కొన్ని పేపర్ కార్యకలాపాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు బహుమతులు, స్వీట్లు పంపిణీ చేశారు. చాలా మంది తల్లిదండ్రులు పాల్గొని పండుగను ఆస్వాదించి సంతోషం వ్యక్తం చేశారు.

## ఆక్స్ ఫర్డ్‌లో హౌస్ ఇనాగిరేషన్ కార్యక్రమం






**కందుకూరు పెన్ పవర్, జూలై6**

పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డులో గల ఆక్స్ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ నందు 11వ హౌస్ ఇనాగిరేషన్ ప్రోగ్రాం ను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులను,ఉపాధ్యాయులను 4 గ్రూపులుగా విభజించి విద్యార్థులు దోషరహితంగా ఇంగ్లీషులో మాట్లాడుటకు ఉపాధ్యాయులను హౌస్ మాస్టర్స్ గా నియమించారు. దీని ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఇంగ్లీష్ మాట్లాడుటకు,మంచి ఉద్యోగ అవకాశాలు పొందుటకు ఎంతగానో ఉపయోగపడుతుంది.ఈ సందర్భంగా ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను పొందుటకు ఏకైక సాధనం ఇంగ్లీషు భాష మాత్రమేనని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ జి. బాల భాస్కరరావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం ఇంగ్లీషులో చక్కగా మాట్లాడుతూ మంచి ఉద్యోగ అవకాశాలు పొందటానికి హౌస్ సిస్టం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కళాశాల డైరెక్టర్ బి. నరేంద్ర బాబు, డీన్.రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, నజీర్,సునీత, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కొత్త క్రిమినల్ చట్టాల పై పోలిస్ సిబ్బందికి అవగాహన ఉండాలి

### సిఐ దాచేపల్లి రంగనాథ్ హితవు




**సింగరాయకొండ పెన్ పవర్,జులై 6:**

కేంద్ర ప్రభుత్వం బ్రిటిష్ చట్టాలకు స్వస్తి చెప్పి అమలు లోకి తెచ్చిన భారత నూతన క్రిమినల్ చట్టాల పై ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ సిబ్బందికి హితవు చెప్పారు. శనివారం సింగరాయకొండ పోలీస్ స్టేషన్ లో ఎస్సై తుళ్ళూరు శ్రీ రాం ఏర్పాటు చేసిన నూతన నేర చట్టాల అవగాహన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ రంగనాథ్ నూతన నేర చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ గతం లో ఉన్న,ఇండియన్ పీనల్ కోడ్ ,క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ల స్థానం లో భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక సురక్ష సంహిత ల పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండి ప్రజలకు సత్వర న్యాయం అందించాలని కోరారు. న్యాయం కోసం పోలీస్ దగ్గరికి వచ్చిన బాధితులకు నూతన నేర చట్టాల ప్రకారం న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సింగరాయకొండ పోలీస్ సిబ్బందికి అత్యవసరం గా ఉపయోగపడే పాత చట్టం లోని సెక్షన్ ల స్థానం లో పొందు పరిచిన నూతన నేర చట్టం లో పేర్కొన్న సెక్షన్ లను తెలియజేసే విధంగా తగిన లిస్ట్ ను అందజేశారు.ఈ అవగాహన కార్యక్రమాన్ని ప్రతి పోలీస్ సిబ్బంది తెలుసుకోవాలని ప్రజలకు నూతన నేర చట్టాల పై అవగాహన కల్పించాలని కోరారు. అవగాహన కార్యక్రమం లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్‌తో ఇంటూరి భేటీ




**కందుకూరు పెన్ పవర్, జూలై6**

జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు.

## శ్రీ సంస్కృతి స్కూల్‌లో ఆంగ్ల భాష నైపుణ్యాలు








**కందుకూరు పెన్ పవర్, జూలై 6**

కందుకూరు పట్టణంలోనే మొట్టమొదటి సారిగా శ్రీ సంస్కృతి స్కూల్ వారు శనివారం అద్వైత్ స్కిల్ హబ్ వారి పర్యవేక్షణలో మొట్టమొదటి సారిగా మన పట్టణంలో విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ టీచర్స్ రాజీవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంగ్లీష్ ఎన్హాన్స్మెంట్ ప్రోగ్రాం, ఇంగ్లీష్ లింగ్ స్టిక్ కార్నివాల్ ప్రోగ్రామ్ ప్రతి శనివారం స్కూల్ ఆవరణలో సరైన నూతన శైలిలో నర్సరీ నుండి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులందరికీ లిజనింగ్, స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ లలో వారిలో ఉన్న నైపుణ్యాలను మెరుగు పరిచేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రూప్ డిస్కషన్, డిబేట్స్, సెల్ఫ్ ఇంట్రడక్షన్, రీడింగ్ టెస్ట్, స్పెల్ బి, డిస్క్రిప్టివ్ లిజనింగ్ లాంటి మరెన్నో ఆంగ్లభాషా కార్యక్రమాల ద్వారా ఇంగ్లీషు భాష నందు ప్రావీణ్యులుగా తీర్చిదిద్దుతున్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉన్నత విద్య, ఉజ్వల భవిష్యత్తుకు ఉపకరించే ఇంగ్లీష్ భాష లో విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించాలని , ఇంగ్లీష్ బాష తో కమ్యునికేషన్ స్కిల్స్, ఆత్మవిశ్వాసం సమకూరుతాయని, ఆంగ్ల భాష పై ఉన్న భయాన్ని వీడితే సరళ భాష అవుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయున్ని అసభ్య పదజాలముతో దుర్భాషలాడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి - బి టి ఏ డిమాండ్



**కందుకూరు పెన్ పవర్, జూలై 6**

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం 'కోరుమానిపల్లె'లోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయున్ని అసభ్య పదజాలంతో దూషించిన రేషన్ డీలర్ ను కఠినంగా శిక్షించాలని బహుజన్ టీచర్స్ అసోసియేషన్( బి టి ఏ) రాష్ట్ర గౌరవాధ్యక్షులు కల్లగుంట మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదులో భాగంగా కందుకూరు మండలం పాలూరు ఎంపీయూపీ పాఠశాలకు వచ్చిన సందర్భంగా మాట్లాడుతూ ఎంఈఓ అనుమతిలేకుండా రేషన్ బియ్యాన్ని పాఠశాల గదుల్లో పెట్టొద్దన్న ఉపాధ్యాయుడిపై డీలర్ నోటికి వచ్చినట్లు తిట్టడంతో టీచర్ కన్నీళ్లు పెట్టుకున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతొందన్నారు. సంఘటన జరిగి ఆరు రోజులవుతున్న బాధిత ఉపాధ్యాయుడికి రక్షణ ఇవ్వకుండా చోద్యం చూస్తున్న అధికారులను తక్షణం సస్పెండ్ చేయాలన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి,విద్యాశాఖ మంత్రి ఉద్యోగులను, ఉపాధ్యాయులను గౌరవించాలని నేతలను హెచ్చరించినప్పటికీ ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఉపాధ్యాయుడి అనుమతి లేకుండా తరగతి గదిలోకి అక్రమంగా ప్రవేశించి విధులకు ఆటంకం కల్గించి భయభ్రాంతులకు గురిచేసిన డీలర్ పై కేసు నమోదు చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం రాజకీయ నాయకులను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు.

## ముద్దాయిలకు 14 రోజులు రిమాండ్

### ఎస్ఐ సైదుబాబు

**పామూరు పెన్ పవర్, జూలై 6:**

పామూరు పట్టణంలో ఈనెల మూడవ తేది ఆర్టీసీ బస్టాండ్ దగ్గర కూల్ డ్రింక్ షాపు వద్ద జరిగిన గొడవ మీద కేసు నమోదు చేశారు. ముద్దాయిలు అయిన కటకం రవి, జగన్నాథం గోపి అను వ్యక్తులను అరెస్ట్ చేసి శనివారం కనిగిరి మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించారు. ముద్దాయిలను దర్శి జైలు కు తరలించామని ఎస్ఐ. సైదుబాబు తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole -523225, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, And Published at H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com